యువత ఓటు నమోదు చేసుకోవాలి

మైదుకూరు : నియోజకవర్గంలోని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క యువత ఓటు నమోదు చేసుకోవాలని టిడిపి ఎపి వారియర్స్ నియోజవర్గ టీమ్ లీడర్ నెట్లపల్లి శివరాం అన్నారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో' మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ 'అనే కార్యక్రమంపై స్థానిక టిడిపి నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ నియోజకవర్గంలోని యువతను ఓటు నమోదు చేసుకునేందుకు చైతన్య పరిచాలన్నారు. కొత్తగా ఓటు నమోదు చేసుకున్న వారిని కలిసి చంద్రబాబుకు ఓటు వేయడం ద్వారా జరిగే ఫలితాలను వివరించాలన్నారు. ఈనెల 20 లోపు కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎపి వారియర్స్ టీం సభ్యులు తప్పేట సునీల్, ఆవిష భారతి, విజయ లక్ష్మి, పాశం సుధాకర్, మేకల చిన్ని, ఆల్తాఫ్ హుస్సేన్, సతీష్, భరత్, శ్రీధర్, నరసింహ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యచరణ సమితి (జెఎసి) పిలుపు మేరకు గురువారం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో కడప తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేట్టారు. ఎపి జెఎసి చైర్మన్ బి. శ్రీనివాసులు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, ఎస్‌టియు నాయకులు ఇలియాస్ మాట్లాడుతూ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల నుంచి ఉద్యోగులకు చెల్లించాలని బకాయిలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 12వ పిఆర్‌సి అమలు చేయాలన్నారు. జిపిఎఫ్ ఎపిజిఎల్ఐ డిఎ, పిఆర్‌సి బకాయిలు, హరియర్స్ చెల్లించాలని కోరారు. ఒపిఎస్ అమలు చేయాలన్నారు. పెన్షనర్లకు అడిషనల్ క్వాంటాం పెంచాలని చెప్పారు. కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. 11వ పిఆర్‌సి హరియర్స్ ఇవ్వాలన్నారు. ఇహెచ్ఎస్ అన్ని నెట్ వర్క్ హాస్పిటల్‌లో నగదు రహిత వైద్యం అందించాలని చెప్పారు. ఐఆర్ 30 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 20న జిల్లాలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈనెల 27న చలో విజయవాడలో ర్యాలీ, ధర్నా నిర్వహిస్తామన్నారు. నిరసనలో జెఎసి నాయకులు తిమ్మారెడ్డి, నిత్య పూజయ్య, బాల పులయ్య, వెంకటరెడ్డి, నరేంద్ర, సైలేశ్వర్ రెడ్డి, పద్మనాభం, కాటమయ్య, నాయకులు శ్రీనివాసులు, నాగార్జున డి. శ్రీనివాసులు, పోలిరెడ్డి, బాలయ్య, నాగిరెడ్డి, భూషణం పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఎపి జెఎసి నాయకులు, ఉద్యోగులు

కార్మికులకు వేతనాలు ఇవ్వాలని వినతి

ఆర్‌టిసి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకులు కోరారు. గురువారం నగరంలోని అర్‌టిసి వర్క్స్ మేనేజర్ హాజంతుల్లాకు వినతి పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కామ నురు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఆర్‌టిసి. డిపోలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు సర్క్యులర్ ప్రకారం కాంట్రాక్టర్ జీతాలు చెల్లించడం లేదని పేర్కొన్నారు. ఇఎస్ఐ, పిఎఫ్ మొత్తం కార్మికుల ఖాతాలలో జమ కావడం లేదని చెప్పారు. ఇఎస్ఐలో కుటుంబ సభ్యులను చేర్చకపోవడంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కార్మికులకు సంవత్సరానికి ఒకసారి పిఎఫ్. ఇఎస్ఐ రశీదులు ఇవ్వాలని, 6 నెలలకు ఒకసారి పెరిగే డిఎతో కలిపి చెల్లించాల్సిన జీతం సర్క్యులర్ నోటీసు బోర్డులో పొందు పరచాలని పేర్కొన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. స్వీపింగ్, క్లీనింగ్ వారికి మెటీరియల్ కాంట్రాక్టరే ఇచ్చేలా చూడాలని తెలిపారు. ప్రతి నెలా 10లోపు కార్మికులకు జీతాలు చెల్లించాలని చెప్పారు ఎపిఎస ఆర్‌టిసి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ వి. తులసి రావు మాట్లాడుతూ ప్రతి 6 నెలలకు పెరిగే డిఎ బకాయిలను అరియర్స్ రూపంలో కార్మికులకు చెల్లించాలని పేర్కొన్నారు. 6 నెలలకు విడదలయ్యే నోటిఫికేషన్ నోటీసు బోర్డు ద్వారా కార్మికులకు తెలియజేయాలని చెప్పారు. కార్మికులందరికి లేబర్ హాలీడేస్ అమలు చేయాలని కోరారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. థర్డ్ పార్టీ విధానాన్ని రద్దుచేసి సంస్థ ద్వారానే కార్మికులకు జీతాలు చెల్లించాలని తెలిపారు. అద్దె బస్సు టెండర్లలో పేర్కొంటున్న విధంగా సిబ్బందికి ఇఎస్ఐ, పిఎఫ్, ఇడిఎల్ఐ వర్తింపచేయాలని పేర్కొన్నారు.

ఆర్‌టిసి వర్క్స్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

ప్రశ్నిస్తేనే సమాజంలో మార్పు : జెవివి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రశ్నించడం ద్వారానే సమాజం మార్పు చెందుతుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ కార్యదర్శి రఘునాథరెడ్డి అన్నారు. జెవివి కళాజాతాలో భాగంగా గురువారం స్థానిక హజరత్ ఆయేషా బాలికల స్కూల్‌లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైంటిఫిక్ టెంపర్ ను పెంచడానికి గత ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తే ప్రస్తుతం దేశంలో పాలకులు దానిని తుంచుతున్నారని తెలిపారు. రాజ్యాంగాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది కానీ అందుకు భిన్నంగా మతం కేంద్రంగా మతోన్మాదాన్ని పెంచి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కల్గిస్తోందని చెప్పారు. ప్రజలందరికీ సైన్స్ అవసరమైన సందర్భంలో శాస్త్రీయ దృక్పథంను పెంచడం కోసం జెవివి చేసే కళాజాత ప్రయత్నాన్ని అభినందించారు. జెవివి రాష్ట్ర నాయకులు మురళీధర్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఎ (హెచ్) లోని శాస్త్రీయ దృక్పథంను పరిరక్షించుకునే క్రమంలో జనవిజ్ఞాన వేదిక ఈ కళాజాత చేపట్టిందని పేర్కొన్నారు. ఊరు..వాడ రాష్ట్ర వ్యాప్తంగా జాత ప్రదర్శన ఇస్తోందన్నారు. కార్పొ రేట్ చదువులపై, పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం, యూత్ – దేశభక్తి పై నృత్యరూపకాలు, బాబాలు ఏవిధంగా మోసం చేస్తారో, మూఢ నమ్మకాలు తొలగించాలనే నాటకాలు, శాస్త్రీయ ధృక్పథం పెంచే పాటలు, మ్యాజిక్ లతో కళాజాత కొనసాగుతుందని చెప్పారు. అనంతరం అరుణ, డాక్టర్ రాజా వెంగల్‌రెడ్డి, ఐక్య ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్షీరాజ ప్రసం గించారు. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం మజహర్ అలీ ఖాన్, అక్బర్ బాష, ఖలీముద్దీన్, యాసీన్, సుల్తాన్, జెవివి రాష్ట్ర నాయకులు త్రిమూర్తులు, మురళీధర్, తవ్వా సురేష్, సునీత, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శు లు పోలంకి శ్రీరాములు, బాలబయన్న, జిల్లా నాయ కులు ఎం.వి. రాజు, సుజన్ కుమార్, సునీత, ప్రియాంక, మధు, ప్రజా సంఘాల నాయకులు కామనూరు శ్రీనివాసులురెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెవివి రాష్ట్ర మాజీ కార్యదర్శి రఘునాథరెడ్డి

పోలింగ్ కేంద్రాల్లో వసతులు సంసిద్ధం

- కలెక్టర్ వి.విజయ్ రామరాజు

ప్రజాశక్తి - కడప

రానున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ స్టేషన్లల్లో సదుపాయాలు, పోలింగ్ సిబ్బందిని సంసిద్ధం చేశామని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని బోర్డ్ మీటింగ్ హాలులో ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల సిబ్బంది తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఆ మేరకు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఎన్ని పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలతో పాటు ఎన్నికల విధుల నిర్వహణకు ఎలాంటి కొరత లేకుండా సిబ్బందిని సంసిద్ధం చేశామని చెప్పారు. జనవరి 22న ఫైనల్ ఎలక్టోరల్ రోల్ పబ్లిష్ చేయడం జరిగిందని, ఓటర్ల జాబితాలో సవరణలు మార్పులు చేర్పులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలన చేస్తున్నారని చెప్పారు. ఎన్నికల ప్రక్రియకు అవసరమైన మేరకు అధికారుల నియామకాలు దాదాపుగా పూర్తి అయ్యాయన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి 1,500 మందికి ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఉన్నాయని, దీనికి అనుగుణంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటి వరకు అన్ని రకాల ఫారాలకు సంబంధించి తమ దృష్టికి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం సవరించామన్నారు. ఇంకనూ ఏవైనా అభ్యంతరాలుంట తగిన ఆధారాలను జతపరుస్తూ సంబంధిత ఫారాలను సబ్మిట్ చేయవచ్చని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాపై ఇంకా ఏమైనా సందేహాలు వుంటే ఆయా నియోజక వర్గాల ఈఆర్వోల దృష్టికి తీసుకెళ్తే వాటిని 48 గంటలలోపే క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార యోగ్యమైనవైతే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల తరపున పనిచేసే ఐటి పర్సన్స్ కు కూడా త్వరలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కాగా అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలో భాగమైన సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలు.. వైఎస్ఆర్ జిల్లాలో ఉన్నందున ఆ మండలాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన చేపడుతున్నామని పేర్కొన్నారు. ఆ పోలింగ్ స్టేషన్లకు సరిపడా సిబ్బందిని కూడా కేటాయించామన్నారు. . కార్యక్రమంలో హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ధనుంజయ, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ ప్రమీల, రాజకీయ పార్టీ ప్రతినిధులు లక్ష్మణరావు (బిజెపి), మనోహార్ (సిపిఎం), పాల్ సుధాకర్ (కాంగ్రెస్), శ్రీనివాసులు (ఆమ్ ఆద్మీ పార్టీ), హరిప్రసాద్ (టిడిపి), మల్లికార్జున (వైసిపి) పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్

గ్రూప్-2 ప్రిలిమ్స్ వాయిదా వేయండి : డివైఎఫ్ఐ

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఐదేళ్లుగా యువజన సంఘాలు, నిరుద్యోగులు అనేక పోరాటాల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం చివరిలో ఎట్టకేలకు గ్రుప్– 2 నోటిఫికేషన్ 897 పోస్టులకు ఇచ్చింది. కానీ అభ్యర్థులకు ప్రిపరేషన్‌కు సరైన సమయం ఇవ్వకపోవడం, సిలబస్ మార్పు చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయాన్ని ఎపిపిఎస్‌సి అధికారులకు, ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోవడం లేదని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ విమర్శించారు. గురువారం పాత బస్టాండ్ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగుల అభీష్టమేరకు నెల రోజుల పాటు గ్రుప్ –2 ప్రిలిమ్స్ పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. అధికారులు అవసరమైతే నిరుద్యోగుల అభిప్రాయాలు సేకరించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఇష్టారాజ్యంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. రాష్ట్రంలో అన్ని రకాల పోటీ పరీక్షలకు వయస్సు 44 సంవత్సరాలు ఉంటే ఎపిపిఎస్‌సి నిర్వహించే పరీక్షలకు మాత్రం వయస్సు 42 పెట్టడం ఏమిటని అని ప్రశ్నించారు. ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్‌కు 1 :50 నిష్పత్తిలో తీసుకోవాలని కోరారు. తక్షణమే ఎపిపిఎస్‌సి అధికారులు నెల రోజుల పాటు ప్రిలిమ్స్ పరీక్ష వాయిదా వేయాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బా నరసింహులు, డేవిడ్ రాజ్ పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : విద్యుత్ ఎస్ఇ

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారి ఎస్. రమణ హెచ్చరించారు. నిరంతర నాణ్యమైన విద్యుత్తును ప్రజలకు అందించాలన్నారు. తమ దృష్టికి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలని అన్నారు. గురువారం ఆయన చింతకొమ్మదిన్నె మండలంలోని 33/11 సబ్‌స్టేషన్‌ను, చింతకొమ్మదిన్నె తదితర ప్రాంతాలలో లైన్లను, ట్రాన్స్‌ఫార్మర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సిబ్బంది, అధికారులతో విద్యుత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యంగా క్షేత్రస్థాయి అధికారులు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులను చేయాలని పేర్కొన్నారు. వ్యవసాయ పొలాలకు అధిక వోల్టేజ్ విద్యుత్ ద్వారా కంచెను ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. తక్కువ ఎత్తులో ఉన్న లైన్లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పగటిపూట వీధిలైట్లు వెలగకుండా తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఒక్క యూనిట్ విద్యుత్ కూడా వృథా కాకూడదు అని అన్నారు. రానున్న పది మరియు ఇంటర్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్లను, లైన్ల నిర్వహణ ముందస్తుగా చేపట్టి అంతరాయాలు లేని నిరంతర విద్యుత్ అందించాలని ఆదేశించారు. విద్యుత్ ఫిర్యాదులు ఎప్పటికప్పుడూ పరిష్కారం కావాలని ఆదేశించారు. దృఢమైన సంకల్పం ఉంటే ఎంతటి కష్టతరమైన పని అయినా సాధ్యమే అని అన్నారు. మార్చిలో మళ్లీ పర్యటిస్తానని అప్పటికి పురోగతి లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట కడప సబ్ డివిజన్ డిఇఇ కృష్ణదేవ, చింతకొమ్మదిన్నె ఎఇలు రమణ, వేణు గోపాల్ వ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్ఇ రమణ

న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి ఖాజా మైనుద్దీన్

న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

అందుబాటులో ఉన్న న్యాయ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి ఖాజా మైనుద్దీన్ పేర్కొన్నారు. మండల న్యాయ సేవ సమితి ఆధ్వర్యంలో గురువారం విజయనగరంను మోడల్ గ్రామంగా ఎంపిక చేసి న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అన్యాయం జరిగినప్పుడు న్యాయం పొందాలన్నారు. పుట్టబోయే బిడ్డ నుంచి మృతి చెందే వరకు ప్రతి ఒక్కరికి చట్టాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. చట్టానికి అందరూ సమానమని ప్రతి ఒక్కరూ తెలుసుకుని అందుకు అనుగుణంగా నడవాలన్నారు. న్యాయవాదులు అందుబాటులో ఉన్న చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం చిన్నగురువలూరు హస్టల్‌ను సందర్శించారు. కార్యక్రమంలో ఎస్ఐ కొండారెడ్డి డిటి యామిని, ఆర్ఐ ప్రమీల, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి నారాయణ రెడ్డి, పిపి వి.జేయన్ శర్మ, ఎక్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, సీనియర్ న్యాయవాదులు జేకే చారి, సిసి పుల్లయ్య, ఏవి రమణ, కరిముల్లా, ప్యానల్ అడ్వకేట్ ఎం శ్రీనివాసులు ,జూనియర్ అడ్వకేట్ ఖాదర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేడు జాబ్ మేళా

కడప : జిల్లా ఉపాధి కార్యాలయం కడప ఆధ్వర్యంలో ఈనెల 16న ఉదయం 10 గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయంలో ఉద్యోగమేళా నిర్వహిం చనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్‌లో సర్వీస్ డెలివరీ మేనేజర్, బిజినెస్ డెవల ప్మెంట్ మేనేజర్ పోస్టులకు, నవభారత్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో సేల్స్ ఎగ్జి క్యూటివ్ పోస్టులకు గాను ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లతోపాటు ఫొటోలు తీసుకొని హాజరుకావాలని కోరారు.

గ్రామాల్లో 'ఉపాధి' పనులు వెంటనే ప్రారంభించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో కూలీలకు ఉపాధి పనులు వెంటనే ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. శివకుమార్, వి.అన్వేష్ డిమాండ్ చేశారు. గురువారం డ్వామా పీడీ యదభూషణ్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు పడక గ్రామాలలో కూలీలకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వలసలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కూలీలకు నేటి ధరలకు అనుగుణంగా కూలి రూ.600 ఇవ్వాలని, పనిముట్లు ఇవ్వకుండా ఐదుళ్లుగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రోజులు పూర్తయిన వారందరికీ పనిముట్లు ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వేసవి అలవెన్స్‌తో పాటు పనిముట్లకు, తాగునీరుకు, మజ్జిగ తదితర అలవెన్స్‌లను యథావిధిగా అమలు చేయాలని కోరారు. లేనియెడల ఈనెల 16న దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ కార్మికులందరూ మండల కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు చేపట్టాలని కోరారు.

డ్వామా పీడీకి వినతి పత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

దగా డిఎస్‌సి వద్దు : ఎన్ఎస్‌యుఐ

పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న ఎన్ఎస్‌యుఐ నాయకులు

ప్రజాశక్తి - కడప

దగా డిఎస్‌సి వద్దు మెగా డిఎస్‌సి నిర్వహించాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి సుమంత్ కుమార్, ఎన్ఎస్‌యుఐ నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా ఇల్లు ముట్టడి కార్యక్రమం చేపట్టారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు నాగ మధు యాదవ్, జిల్లా నాయకులు హాజరయ్యారు. ముట్టడి కార్యక్రమానికి ముందు నిరుద్యోగులను నట్టేట ముంచిన జగన్ ప్రభుత్వానికి నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కడప నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి ఇంటి వద్దకు ర్యాలీగా బయలుదేరిన నాయకులను గోకుల్ లాడ్జి సర్కిల్ వద్ద పోలీసులు మోహరించి అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అరెస్టులకు, నిర్బంధాలకు, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగుల భర్తీ, ప్రతి ఏటా జనవరి 1 న జాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్బాలు పలికిన జగన్ రెడ్డి నిరోద్యోగులని నిలువునా మోసం చేశారన్నారు. 25 మంది ఎంపిలను ఇస్తే కేంద్ర మెడలు వంచి సాధిస్తామన్న ప్రత్యేక హోదా ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పరిశ్రమలు వస్తాయని, నిరోద్యోగులకు అన్ని విధాలుగా ఉద్యోగ అవకాశాలు కల్పించి వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె పవన్ తేజ, సందీప్, సుశీల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌర్య శీలం, బట్టు శ్రీకాంత్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధ్రువ కుమార్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్లు ప్రొద్దుటూరు వంశీ యాదవ్, జమ్మలమడుగు సునీల్, బద్వేలు మహబూబ్ బాషా, మైదుకూరు మల్లికార్జున్ రెడ్డి, పులివెందుల కొమ్మది శ్రీ సాయి తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచంలోనే అత్యంత ధనికుడు కావాలన్నదే జగన్ లక్ష్యం : సిఆర్‌సి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రపంచంలోనే జగన్ అత్యంత ధనికుడు కావాలన్నదే లక్ష్యంగా, ఐదేళ్ల పాటు ఘోరంగా పాలన సాగించారని ఎమ్మెల్సీ రామచంద్రయ్య అన్నారు. ద్వారకా నగర్‌లోని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి నివాసంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎప్పుడు డబ్బు ధ్యాస తప్ప, రక్త సంబంధం గూర్చి పట్టించుకోలేదని, ప్రజా సంక్షేమం పట్టలేదని చెప్పారు. టిటిడి మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి దెబ్బకు టిటిడి అతలాకుతలం అయిందని, హైదరాబాద్ రాజధాని గురించి ఆయన మాట్లాడడం హేయనీయ మన్నారు. సొంత ఎమ్మెల్యేలను జగన్ కంట్రోల్ చేయలేని స్థితికి దిగజారి పోయారని తెలిపారు. ఆర్థిక లబ్ది పొందిన వారే ఆ పార్టీలో ఉన్నారని పేర్కొన్నారు. చస్తే పాతిపెట్టే శ్మశానాలను జగన్ బంధువులు, వైసిపి నాయకులు పంచుకుంటున్నారని విమర్శించారు. 5 ఏళ్లు దోపిడీ పాలన కొనసాగించిన జగన్, ఇప్పుడు ప్రక్షాళన అంటే నమ్మేది ఎవరని ప్రశ్నించారు. గ్రేటర్ రాయలసీమలో బలిజలకు ఒక్క సీటు కేటాయించని ఆయన, బలిజల ప్రాముఖ్యత ఉన్నచోట కూడా మొండి చేయి చూపారని చెప్పారు. మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 16 నెలలు జైల్లో ఉన్న జగన్ బ్రిటిష్ పాలనను స్టడీ చేసి, ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. రాష్ట్ర పోలీసులను సొంత సైన్యంగా వాడుకుంటూ, ప్రతిపక్ష నాయకుల పై కేసులు పెట్టి, భయపెట్టి పాలన చేస్తున్నారని విమర్శించారు. ప్రజా తిరుగుబాటుతో బ్రిటిష్ పాలకులు దేశం విడిచి పారిపోయారని గుర్తుచేస్తూ ప్రజలు తిరగబడితే జగన్ ఎంత అని హెచ్చరించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం విస్మరించి, ప్రజలను పీల్చి పిప్పి చేసిన జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఆశయాలు నెరవేరాయని, సిఎం కావాలన్న ఆశయం, అత్యంత ధనికుడు కావాలన్న ఆశయం, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాలన్న ఆయన ఆశయాలు నెరవేరాయని అన్నారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్‌కు ప్రజలు మరో ఛాన్స్ ఇవ్వరని, జగన్ ఇంటికి వెళ్లడానికి సిద్ధం, అని చమత్కరించారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి హరి ప్రసాద్, నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి పాల్గొన్నారు.

పైప్ నుంచి వృథాగా పోతున్న నీరు

పైప్‌లైన్ లీకేజీ.. తాగునీరు వృథా

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక పులివెందుల – రాయచోటి బైపాస్ మార్గంలో ఉన్న తాగునీటి పైప్‌లైన్ లీకేజ్ కావడంతో తాగునీరు వృథాగా ఏరుల్లె పారుతోంది. పాపాఘ్ని నది నుంచి స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న ప్రజలకు తాగునీరు అందించేందుకు పైప్ లైన్ వేశారు. అయితే రోడ్డు పనులు చేసే వారు జేసీబీతో గుంతలు తీసే సమయంలో తాగు నీటి పైపు పగిలి పోయింది. తాగు నీటి పైపు పగిలి పోవడంతో 15 రోజుల నుంచి రాజీవ్ నగర్ కాలనీకి వెళ్లే తాగునీరు అంతా వృథాగా మట్టిలోనే ఏరుల్లె పారుతోంది. తాగునీరు వృథాగాపోతున్న విషయం పంచాయతీ సిబ్బందికి తెలిసినా మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. వేసవిలో తాగునీరు ఇబ్బందులు తలెత్తే ఉండా ఉండాలంటే ఇలాంటి లీకేజీలకు మరమ్మతులు చేయాల్సి ఉండగా వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టక పోవడం శోచనీయం. పైపు లీకేజీ సరిచేయడంలో విఫలమైన అధికారుల తీరును ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రాజీవ్ నగర్ కాలనీకి సంబంధించిన పైపు లీకేజీ ఉన్న చోట మరమ్మతులు చేయకపోతే తమకు భవిష్యత్తులో తాగునీటి ఇబ్బందులు ఎక్కువయ్యే ప్రమాదముందని ప్రజలు పేర్కొన్నారు. పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టి సిబ్బందితో పని చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

పశువులకు బీమా తప్పక చేయించాలి

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని ద్వారకానగరం గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ సరోజమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో హెల్త్ క్యాంపులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్ని పశువులకు గాలికుంటు టీకాలను వేయించుకోవాలని సూచించారు. పశువైద్యాధికారి ఎం సుదర్శన్ రెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించారు. పాడి రైతులు తమ పశువులకు బీమా చేసుకోవాలన్నారు. రూ. 30 వేలు విలువచేసే పశువులకు కేవలం రూ. 396 ప్రీమియం చెల్లించి బీమా చేయించుకుంటే మూడు సంవత్సరాల లోపల ఏదైనా కారణం చేత పశువు మరణిస్తే బీమా పరిహారం మొత్తం పొందవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో 78 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు, 16 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, 24 దూడలకు, 118 గొర్రెలకు నట్టల నివారణ మందులు తాపించారు. 32 పశువులకు సాధారణ చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హజరత్ రెడ్డి పశువైద్య సిబ్బంది లక్ష్మి మునెయ్య, రమేష్ బాబు, శివ రామోహన్, రిలయన్స్ ప్రతినిధి అమీర్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి- కడప

విద్యార్థి దశ నుంచి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జెమ్స్ నేషనల్ హై స్కూల్ ప్రిన్సిపల్, కరస్పాండెంట్ పి. మజీద్ అలీ ఖాన్, రాయల్ కరీముల్లా అన్నారు. జాతీయ రహదారి భద్రత ఉత్సవాల సందర్భంగా గురువారం జెమ్స్ హై స్కూల్ కరస్పాండెంట్ మజీద్ అలీ ఖాన్ చేతుల మీదగా ట్రాఫిక్ నిబంధనల కరపత్రాలను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ట్రాఫిక్ నిబంధనలపై కరపత్రాలను పంచుతూ సేవలందిస్తున్న రాయల్ రషీద్ అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నసీర్ హుస్సేన్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

చాపాడు : మండల పరిధిలోని గుంతచియ్యపాడు గ్రామానికి చెందిన ప్రొద్దుటూరు దస్తగిరమ్మ అనారోగ్య కారణాలతో వైద్య చికిత్సల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి సహకారంతో రూ.6 లక్షల నిధులు మంజూరు చేయించి గురువారం బాధితులకు చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ ద్వారా అన్ని రకాల వైద్య చికిత్సలు ఉచితంగా చేయిస్తోందని చెప్పారు. ఆరోగ్య శ్రీ పరిధిలో లేని చికిత్సలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితులకు ఆదుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మహేష్ యాదవ్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే విమర్శలు : టిడిపి

కడప అర్బన్ : కడప ఎమ్మెల్యే ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా ఓటమి భయంతోనే, ఆయన సోదరుడితో టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస రెడ్డి, కడప నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి మాధవిని వ్యక్తిగత విమర్శలు చేయిస్తున్నారని టిడిపి నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్ లోని టిడిపి కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సిఎం సోదరుడు అహమ్మద్ బాష ఏంటో ఆయన మాటల తీరు తెలియజేస్తుందని చెప్పారు. సభ్య సమాజం తలదించుకునేలా దుర్మార్గమైన సంస్కార హీనతకు తార్కాణమన్నారు. సభ్యత, సంస్కారం ఎమ్మెల్యే సోదరునికి నేర్పాలని, అలా కాకపోతే శిక్షణ శిబిరాలకు పంపితే, అందరిని గౌరవించేలా శిక్షణలో నేర్పి పంపేందుకు తాము సిద్ధమే అన్నారు. మచ్చలేని రాజకీయ నాయకుడు శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి చేసింది ప్రజలందరికీ తెలిసిన విషయమే అన్నారు. రానున్న ఎన్నికల్లో మాధవి గెలుపు ఖాయమన్నారు. సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శి జయకుమార్, ప్రేమ్ కుమార్, సుబ్బరాయుడు, బండి జయ శేఖర్ పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలల బలోపేతానికి సహకరించండి

కడప అర్బన్ : ఉర్దూ పాఠశాలల బలోపేతానికి సహకరించాలని రూట రాష్ట్ర అదనపు ప్రధాన క్యార్యదర్శి మహమ్మద్ అయూబ్, రాష్ట్ర డైరీ కమిటీ చైర్మన్ అబ్దుల్ హకీమ్ సాహెబ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జాకీర్ హుసేన్ కోరారు. గురువారం వారు జోన్–4 ఆర్‌జెడిగా ఉద్యోగోన్నతి పొందిన వై. రాఘవరెడ్డిని, డిఇఒ అనురాధను కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా ఉమ్మడి రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్‌లో ఉర్దూ విద్యా సంస్థల పరిరక్షణ, స్థాపనకు, విద్యార్థుల సర్వతోమఖాభివృద్ధికి, ఉర్దూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రూట సంఘం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ జిలానీ బాషా, రాష్ట్ర డైరీ కమిటీ కో – చైర్మన్ సయ్యద్ సిరాజుద్దిన్, జిల్లా హౌస్ బిల్డింగ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి విశ్వనాథరెడ్డి, నగర శాఖ కార్యదర్శి హిఫాజతుల్లా పాల్గొన్నారు.

ఆర్‌జెడి రాఘవరెడ్డిని సన్మానిస్తున్న రూట నాయకులు

ప్రజలే ప్రచార సారధులు : ఎంపీ

శంఖారావం పూరించి ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో జగనన్న పాలనలో సంక్షేమ ఫలాలు అందుకున్న ప్రజలే ప్రచార సారధులని కడప ఎంపీ వై.ఎస్. అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు నియెజకవర్గ వైసిపి ఎమ్మెల్యేగా రాచమల్లు ప్రసాదరెడ్డి గురువారం ఎంపీ ప్రారంభించారు. ముందుగా అమ్మవారిశాలలో రామేశ్వరంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎంపీ మాట్లాడుతూ రెండు పర్యాయాలు ఇక్కడి నుంచే ప్రచారం మొదలు పెట్టామని గుర్తు చేశారు. రాచమల్లు నాయకత్వంలో ప్రొద్దుటూరు ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. దీనంతటికి ఇక్కడి ప్రజలే ప్రత్యక్ష సాక్షులన్నారు. 2019లో ఇచ్చిన హామీలన్నిటినీ 95శాతం పూర్తి చేశామన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో కరోనాతో రెండు సంవత్సరాలు ఆదాయం తగ్గి ఖర్చుపెరిగినప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందని చెప్పారు. 14 సంవత్సరాలు చంద్రబాబు పాలనలో చెప్పుకోవడానికి ఒక్క మంచి పని లేదన్నారు. రైతు రుణమాఫీలు, డాక్రా రుణమాఫీలు అమలు కాలేదన్నారు. హామీలు నెరవేర్చని కరపత్రంతో మళ్లీ టిడిపి వారు మీ ముందుకు వస్తున్నారని ప్రజలు మరోసారి మోసపోకుండ తస్మాత్ జాగ్రత్తగా ఉండాలన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జగనన్నకు మద్దతిచ్చేందుకు ప్రజలందరూ సంసిద్దంగా ఉన్నారన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టని విధంగా సంక్షేమ పథకాలు వైసిపి అమలు చేసిందని చెప్పారు. ఎమ్మెల్యేగా రాచమల్లును, ఎంపీగా అవినాష్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. సింహం సింగిల్‌గా వస్తుందని ఇలాంటి జగన్‌ను ఓడించేందుకు ఒంటిరిగా వచ్చేందుకు ధైర్యం చాలక టిడిపి, జనసేన, బిజెపి కలిసికట్టుగా వస్తున్నాయని ప్రజలు గమనించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుమతులివ్వని కారణంగా కడప స్టీల్ అమలు కాలేదన్నారు. జగన్ వల్ల జిల్లాలో 2వేల నుండి 5వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు వచ్చాయన్నారు మనమందరమూ ఫ్యాన్ గుర్తుకే ఓటేసి వైసిపి మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారుం. ఎంఎల్ఎ రాచమల్లు మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి సంక్షమాన్ని చేసి తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

శంఖారావం పూరించి ప్రచారం ప్రారంభిస్తున్న ఎంపీ అవినాష్‌రెడ్డి

సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పట్టణంలో నిత్యం రద్దీగా ఉన్నటువంటి ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని డిఎస్‌పి యశ్వంత్‌కు సిపిఎం పట్టణ కార్యదర్శి జి. ఏసుదాసు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జి. ఏసుదాసు మాట్లాడుతూ పట్టణం ఇప్పుడిప్పుడే అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతూ వస్తుందనారు. ఈ తరుణంలో వాహనాల రద్దీ, జన సంఖ్య రద్దీ ఎక్కువ అవుతుండడం వల్ల అనేక చోట్ల దొంగతనాలు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల కాలంలో తాడిపత్రి బస్టాండు, ప్రొద్దుటూరు బస్టాండు వద్ద చాలా దొంగతనాలు చోటు చేసుకున్నాపయన్నారు. అనేకసార్లు s పోలీస్ సిబ్బంది దొంగలను పట్టుకుని కేసులు నమోదు చేశారన్నారు. ఇటీవల యాక్సిడెంట్ చేసినా వాహనాలను సిసి కెమెరాలు లేక గుర్తించలేకపోతున్నామన్నారు. ఇలాంటి తరుణంలో జమ్మలమడుగులోని కోయిలకుంట రోడ్డు, తాడిపత్రి రోడ్డు, ప్రొద్దుటూరు రోడ్డు, ముద్దనూరు రోడ్డు బైపాస్ లలో అలాగే బస్టాండ్లలో దొంగతనాలు జరుగకోకుండా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో గాంధీ సర్కిల్ మూడు రోడ్లు కూడలి వద్ద మాత్రమే ఉన్నాయని తెలియజేశారు. స్పందించిన డిఎస్‌పి జమ్మలమడుగు పట్టణంలో శాంతి భద్రతలకు భంగం కలగకుండా ప్రజలంతా స్వచ్ఛగా జీవించేలా ఉండాలని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆటో కార్మికులు కూడా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన మా దృష్టికి తీసుకొని రావలసిందిగా తెలిపారు. వెంటనే సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తాం అని తెలిపిన హామీ ఇచ్చారు. డిఎస్‌పి సిపిఎం, సిఐటియు తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు నాయకులు దాసరి విజయ్, ఏ.వినయ్ కుమార్, అబ్రహం, మన్సూర్, కమల్ బాష , కృష్ణారెడ్డి , హాజీవలి, వెంకటేష్ నాయక్, అంజి నాయక్ పాల్గొన్నారు.

డిఎస్‌పికి సమస్యను వివరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజల హృదయాల్లో మినీ మేనిఫెస్టో

ప్రజాశక్తి- జమ్మలమడుగు రూరల్

టిడిపి మేనిఫెస్టో ప్రజల హృదయాల్లోకి చేరిందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి అన్నారు. గురువారం జమ్మలమడుగులోని 11,12 వార్డులో భవిష్యత్‌కు గ్యారెంటీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు. ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు, ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు, ఇంటింటికి సురక్షిత మంచినీరు, పూర్ టు రిచ్ వంటి పథకాలు ఉన్నాయన్నారు. ముందుగా భూపేష్ రెడ్డి సమక్షంలో 10 కుటుంబాలను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో ప్రేమ్ కుమార్, పుష్పరాజు, మాబు, మస్తాన్వలి, బాషా ఉన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, దేవగుడి యూత్, నాగేశ్వరరెడ్డి, జింకల మహబూబ్ బాషా, జనసేన పార్టీ కో– ఆర్డినేటర్ నల్లంసెట్టి నాగార్జున, భాగ్యమ్మ, దేవమ్మ, పవన్, చెన్నయ్య, శేఖర్ రెడ్డి , మస్తాన్ రెడ్డి, మూలింటిగురప్ప, శివ, ప్రభాకర్, జయచంద్ర, మద్దిలేటి, భాస్కర్, సత్యం, సురేష్, ఓబులేసు, దివాకర్ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు, పాల్గొన్నారు. **ముద్దనూరు :** టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి సతీమణి జ్యోతమ్మ అన్నారు. మండలంలోని ఓబుళాపురం గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. మహిళలకు కూడా మంచి పథకాలు పొందుపరిచారని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు రామసుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, ప్రేమనాథ్ రెడ్డి, రాజారెడ్డి, నరేంద్రనాథ్ రెడ్డి, జయసింహ రెడ్డి, విష్ణు, గడ్డం శంకర్, పవన్, గంగరాజు కార్యకర్తలు, పాల్గొన్నారు.

సమితి అధ్యక్షులుగా గూడూరు మస్తాన్

కడప అర్బన్ : మైదుకూరు మున్సిపల్ దూదేకుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులుగా గూడూరు మస్తాన్‌ను కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మన్సూర్ అక్బర్ నియమించి నియామక పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా మైదుకూరు నియోజకవర్గంలో 25వేల ఓట్లు ఉన్నా యని, వారిసమస్యల పరిస్కారం కోసం, ప్రభుత్వం తో పోరాటం చేయటానికి దూదేకుల హక్కుల పోరాట సమితిని బలపరుస్తూ వారికి సేవలు అందిచ్చేదానికి సైన్యాన్ని తయారు చేస్తున్నామని తెలి పారు. కార్యక్రమంలో దూదేకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడు బాషా, రాష్ట్ర కోశాధికారి రూపన గుడి హుస్సేన్, గౌరవ సలహా దారులు బాబయ్య, జిల్లా అధ్యక్షులు మహబూబ్ బాషా, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, నాయకులు దస్తగిరి, ఖాదర్ సాబ్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత అందరి బాధ్యత

కమలాపురం : రోడ్డు భద్రత అందరి బాధ్యత అని సివిరామన్ సైన్స్ క్లబ్ కడప డివిజన్ అధ్యక్షులు ఆర్. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. 35వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దచెప్పలిలో జన విజ్ఞాన వేదిక, సివి రామన్ సైన్స్ క్లబ్, ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రోడ్డు నియమాలు, రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాలు జరిగేటటువంటి ఛాయాచిత్ర ప్రదర్శనను రూపొందించి విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధాన ఉపాధ్యాయులు కె. బాబు రోడ్డు నియమాలు తెలుసు కుంటే ప్రమాదాలు చోటు చేసుకోవని చెప్పారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, రాజేశ్వర ప్రసాద్, సునీల్, జి సురేంద్ర బాబు, కె. ప్రసాద్, విజయ, నాగజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

ఛాయా చిత్రాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: KADAPA

O.S.No. 902/2022

Palempalle Raghava Reddy, Son of Narayana Reddy, Hindu, Resident of D.No.5/65, Naraharipuram Village, Vedururu, Chapadu Mandal, Kadapa District.

...Plaintiff

Vs

1) The Managing Director, Agri Gold Towers, A.V.S.N. Rao @ Kumar, Plot No.6, Door No.40-6-3, Old Revenue Colony, Nimmagadda, Somasankaravari Street, M.G.Road, Vijayawada-520010.
2) D.Suresh Kumar Reddy, Son of Chandrasekhar Reddy, Director, Agri Gold Group, Flat No.508, Vijaya Durga Apartments, Vijayadurga Colony, Kadapa, YSR Kadapa District.

...Defendants

NOTICE TO DEFENDANTS 1&2

ఇందుమూలముగా ప్రతివాదులు అయిన మీకు పై దావాలో తెలిపిన వాది తెలియజేయడం ఏమనగా మీ మీద పై దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావా మీ నోటీసుకు గానూ 21.02.2024వ తేదీన వాయిదా వున్నది. కావున మీరు 21.02.2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు పైన తెలిపిన కోర్టునందు స్వయముగా గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఎటువంటి ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకొనవలెను. లేనిచో రాజశ్రీ కోర్టు వారు మీపై పరోక్షముగా తీర్మాణించబడును.

//By Order of the Court//
S.NAGI REDDY
Advocate for Plaintiff,
Kadapa City. Cell: 9440941948.

రాయల్ రషీద్ జీవిత చరిత్ర పుస్తకం ఆవిష్కరణ

కడప అర్బన్ : న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో ప్రముఖ సీనియర్ ఫ్రీలాన్స్ ఫొటోగ్రాఫర్, జర్నలిస్టు స్వర్గీయ షేక్. అబ్దుల్ రషీద్ (రాయల్ రషీద్) జీవిత చరిత్ర పుస్తకాన్ని ఎపి భవన్ విశ్రాంత సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పూర్ణచంద్రరావు అడిషనల్ రేసిడెంట్ కమిషనర్ పర్సనల్ సెక్రెటరీ హరీష్, డివిజనల్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డి.సందీప్ చేతుల మీదుగా రాయల్ రషీద్ తనయుడు షేక్. అబ్దుల్ షబ్బీర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీ భవన్ అధికారులు మాట్లాడుతూ తండ్రి ఆశయాలను ఆయన తనయులు నెరవేర్చడం అభినందనీయమన్నారు.

టిడిపిలోకి భారీగా చేరికలు

కలసపాడు : మండలంలోని లింగారెడ్డిపల్లె , మహానంది పల్లె గ్రామ పంచాయతీలకు చెందిన సుమారు వెయ్యి మంది గురువారం మాజీ ఎంపిపి, జడ్‌పిటిసి దాదన రాంభూపాల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి మన్యం మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో లింగారెడ్డి పల్లె మాజీ సర్పంచ్ బాల వెంకటరెడ్డి, కొత్తపల్లి సిద్ధారెడ్డి కుమారుడు రంగారెడ్డితో కలసి గురువారం టిడిపి తీర్థాన్ని పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, రానున్న 2024 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో తెలుగుదేశం అభ్యర్థి రోషన్ను గెలిపించి చంద్రబాబునాయుడుకు కానుక ఇవ్వాలని అన్నారు కార్యక్ర మంలో, సుర విజయభాస్కర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, శ్రీనివాసన్ రెడ్డి, డి రమణ య్య, ప్రభాకర్, వేల్పుల శీను, భాస్కర్ రెడ్డి , జి వెంకటేశ్వర్లు, లాల్ పిర, మద్దిలేటి, బక్కిరెడ్డి, కొండారెడ్డి, మారం రెడ్డి, తిరుపాల్‌రెడ్డి, కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన లింగారెడ్డిపల్లి, మహానందిపల్లి వాసులు

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE: KADAPA

I.P. No.46/ 2021

Ganjikunta Tirumal Kumar, S/o G. Pandu Rangaiah, Aged 44 years, R/at Door No.20/705-6, Flat No.204, Sree Venkateswara Avenue, Co-Operative Colony, Nehru Park, Kadapa City, Y.S.R. District. ...Petitioner

Vs

1. B. Lakshmi Reddy
2. B. Lakshmi Devi
3. M. Madhusudhan Reddy
4. Valluru Ravi Sekhar Reddy, S/o Father's name not known to the petitioner, Aged 48 years, R/at D.No.C-01/44-3, Railway Station Road, OPP. GVR Towers, Kadapa City, Y.S.R. District.
5. Suru Vinod Kumar
6. C. Lakshmaiah
7. B. Satish Kumar Reddy
8. P.Bhaskar Reddy, S/o Father's name not known to the petitioner, Aged 58 years, R/at Reddy Street, Chennur Village, Chennur, Chennur Mandal, Y.S.R. District.
9. T. Bhaskar.
10. M. Gangadhar Rao.
11. K. Narasimha Murthy.

...Respondents

4వ, 8వ రెస్పాండెంట్స్‌కు పత్రికా ముఖంగా సమను

పైన తెలిపిన కోర్టులో పిటిషనర్ ఇన్‌సాల్వెన్సీ పిటీషన్ 27–3–2024వ తేదీన వాయిదా వున్నది. కావున పై ఐ.పి.నందు 27–3–2024వ తేదీన ఉదయం 10.30 గంIIలకు పైన కనపరచిన 4వ, 8వ రెస్పాండెంట్స్‌కు ఎటువంటి ఆక్షేపణలున్న యెడల స్వయంగా గానీ, లేక వకీలు ద్వారా గానీ హాజరై వారి యొక్క ఆక్షేపణలు తెలుపగోరుచున్నారు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
జి.త్రివిక్రమ్‌సింగ్,
అడ్వకేట్, కడప. సెల్: 9866790979.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE: KADAPA

I.A.No. 239/2021
I.P. No.46/ 2021

Ganjikunta Tirumal Kumar, S/o G. Pandu Rangaiah, Aged 44 years, R/at Door No.20/705-6, Flat No.204, Sree Venkateswara Avenue, Co-Operative Colony, Nehru Park, Kadapa City, Y.S.R. District. ...Petitioner

Vs

1. B. Lakshmi Reddy
2. B. Lakshmi Devi
3. M. Madhusudhan Reddy
4. Valluru Ravi Sekhar Reddy, S/o Father's name not known to the petitioner, Aged 48 years, R/at D.No.C-01/44-3, Railway Station Road, OPP. GVR Towers, Kadapa City, Y.S.R. District.
5. Suru Vinod Kumar
6. C. Lakshmaiah
7. B. Satish Kumar Reddy
8. P.Bhaskar Reddy, S/o Father's name not known to the petitioner, Aged 58 years, R/at Reddy Street, Chennur Village, Chennur, Chennur Mandal, Y.S.R. District.
9. T. Bhaskar.
10. M. Gangadhar Rao.
11. K. Narasimha Murthy.

...Respondents

4వ, 8వ రెస్పాండెంట్స్‌కు పత్రికా ముఖంగా సమను

పైన తెలిపిన కోర్టులో పిటిషనర్ ఇన్‌సాల్వెన్సీ పిటీషన్ మరియు ad-interim Protection order from arrest 27–3–2024వ తేదీన వాయిదా వున్నది. కావున పై I.A. No.231/2021 నందు 27–3–2024వ తేదీన ఉదయం 10.30 గంIIలకు పైన కనపరచిన 4వ, 8వ రెస్పాండెంట్స్‌కు ఎటు వంటి ఆక్షేపణలున్న యెడల స్వయంగా గానీ, లేక వకీలు ద్వారా గానీ హాజరై వారి యొక్క ఆక్షేపణలు తెలుపగోరుచున్నారు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
జి.త్రివిక్రమ్‌సింగ్,
అడ్వకేట్, కడప. సెల్: 9866790979.

'జగన్ పాలనలో సంక్షేమం మేడిపండు చందం'

ప్రజాశక్తి - కడప

జగన్ పాలనలో రాష్ట్రంలో సంక్షేమం మేడిపండు చందంగా తయారైందని పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్. నర్రెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇందిరాభవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభత్వాలు సమర్ధవంతంగా అమలు చేసిన పథకాలకే పేర్లు మార్చి జగన్ ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. జగన్ నామకరణాల స్పెషలిస్టు అని ఎద్దేవ చేశారు. పావు కోడికి ముప్పావు మసాలా అన్నట్లు పనికంటే ప్రచార ఖర్చు ఎక్కువ అన్నారు. జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరు తో ప్రజలకు ఇచ్చింది గోరంత కాగా ధరలు పెంచి ప్రజల నుంచి లాక్కున్నది కొండంత అన్నారు. 8 సార్లు కరెంటు, 3 సార్లు ఆర్‌టిసి ఛార్జీలు పెంచారని వాపోయారు. మద్యం, ఇసుక, సిమెంటు, పెట్రోల్, డీజిల్, నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి అని అన్నారు. కర్ణాటక, తమిళనాడు తదితర పొరుగు రాష్ట్రాలకంటే ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ. 6– రూ.7 ఎక్కువగా ఉన్నాయని, బాదుడే బాదుడని, తమ పార్టీ అధికారంలోకి వస్తే పెట్రోల్ ధరలు తగ్గిస్తానని ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు జగన్ చెప్పారు అని తెలిపారు. మట్టి ముంత ఇచ్చి వెండి చెంబు దొంగిలించినట్లుంది జగన్ ప్రభుత్వ వైఖరి అని వాపోయారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, నగర అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, పిసిసి డెలిగేట్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్యామలాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ గౌడ్, ఎర్రగుంట్ల మండల అధ్యక్షులు యేసయ్య, గౌరీ దేవి,నాగరత్న , బి.సంతోషమ్మ పేర్లపాటి విష్ణు, హరి ప్రసాద్, రఫీక్ ఖాన్, బాలం సుబ్బరాయుడు, ఉత్తన్న, నరసింహారెడ్డి, అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

షరతులు లేని పెన్షన్ ఇవ్వాలి

జమ్మలమడుగు రూరల్: చేనేత కార్మికులకు షరతులు లేకుండా పెన్షన్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివ నారాయణ తెలిపారు. గురువారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఎపి చేనేత కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేతలకు నూతనంగా పెన్షన్ కావాలంటే చేనేత కార్మికులు ఎప్పటి నుంచి మాస్టర్ వీవర్స్ వద్ద పనిచేస్తున్నారు..మాస్టర్ వీవర్ చెల్లించిన రెండేళ్ల వేతనం చేనేత కార్మికులకు బ్యాంకు ఖాతాలో ఆన్‌లైన్ ద్వారా నగదు వేతనం బదిలీ అయినట్లు ఆధారాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు తీసుకురావడం సరికాదని పేర్కొన్నారు. మాస్టర్ వీవర్స్ వద్ద చేనేత కార్మికుడు రెండు సంవత్సరాలపాటు పనిచేస్తున్నట్లు పత్రం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ షరతులు రద్దు చేయాలని 50 సంవత్సరాలు నిండిన తర్వాత చేనేత గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు ద్వారా పెన్షన్ విధానం అమలు జరపాలని శివ నారాయణ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు కొండయ్య, లక్ష్మీనారాయణ, సంజీవరాయుడు, దాసు పాల్గొన్నారు.

7న మొల్ల సాహితీ జయంతి ఉత్సవాలు

కడప అర్బన్ : మొల్ల సాహితీ జయంతి ఉత్సవాలు మార్చి 7 నుంచి ప్రారంభమవుతాయని సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి జి.వి. మనోజ్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. మొల్లమాంబ జన్మించి 700 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆమె జయంతి ఉత్సవాలను జిల్లాలో ఏడు ప్రాంతాలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శాలివాహన వంశాన ప్రభవించి, రామాయణాన్ని రచించి, సాహితీ లోకాన అజరామర కీర్తి నందిన కవయిత్రి మొల్ల జన్మస్థలి అయిన గోపవరంలో ప్రథమ జయంతి సభ మార్చి 7 నుంచి వరుసగా వారం రోజులపాటు జిల్లాలలో పలు ప్రాంతాలలో నిర్వహించి, ముగింపు ఉత్సవాన్ని 13వ తేదీన జిల్లా కేంద్రమైన కడపలో ఘనంగా చేయనున్నామని తెలిపారు.

ఘనంగా 12వ శిలువ గిరి వార్షికోత్సవ వేడుకలు

ముద్దనూరు : ముద్దనూరు– జమ్మలమడుగు రహదారిలోని పులికోన ఘాట్ వద్ద ఉన్న సీయోను కొండలో శిలువ గిరి 12వ వార్షికోత్సవ వేడుకలను గురువారం క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎల్ఎమ్ కాంపౌండ్‌లోని సిఎస్ఐ చర్చ్ పాస్టర్ రెవరెండ్ దేవసహాయం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్య ప్రసంగీకులు దువ్వూరు ప్రిస్బిటర్ ఇన్‌ఛార్జి డివిజనల్ చైర్మన్ రెవరెండ్ పాస్టర్ దానియేలు,డివిజనల్ చైర్మన్ రెవరెండ్ పాస్టర్ ప్రభాకర్ శిలువ ప్రాముఖ్యత గురించి వివరించారు. ముఖ్య అతిధులు రెవరెండ్ పాస్టర్లు ప్రభాకర్, విక్టర్ ప్రేమ్ సాగర్, మైకేల్ బాబు, రబ్బిన్ బాబు,జాకబ్ ఫ్రాంక్, మోహన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జమ్మలమడుగు సిఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అగస్టిన్ రాజు, సర్పంచ్ సరళ పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, యూత్, సంఘస్తులు పాల్గొన్నారు.

వైసిపి ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి- పులివెందుల రూరల్

స్థానిక వైఎస్ఆర్ ఆడిటోరియంలో గురువారం వైసిపి ఆత్మీయ సమావేశం గురువారం పట్టణంలోని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వై.ఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ. గడిచిన ఐదేళ్ల పాలనలో సిఎం జగన్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి విశేష కృషి చేశారన్నారు. అర్హతే ప్రామాణికంగా నవరత్నాల సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపినట్లు వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని. పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా, రాప్తాడులో ఈనెల 18న నిర్వహించే సిద్ధం భారీ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలన్నారు. మండల వ్యాప్తంగా వైసిపి కార్యకర్తలు, శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సిద్ధం సభను విజయవంతం చేయాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న వై.ఎస్. మనోహర్‌రెడ్డి

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE: KADAPA

E.P.No. 120/2019
O.S.No. 261/2013

Vankadari Ramu, S/o V.V.S. Satyanarayana, Aged 41 years, Business, R/at D.No.19/804, J.M.Street, Kadapa City, Y.S.R.District.

...Decree Holder

Vs

Kota Sujatha, W/o Kota Prasad, Aged about 44 years, R/at D.No.17/205, Mandi Bazaar, Kadapa City, Y.S.R.District.

...Judgment Debtor

నోటీసు

పై E.P.లోని డిక్రీ హోల్డర్ తన డిక్రీ బాకీ వసూలు నిమిత్తము నీ తాలూకు E.P.షెడ్యూల్ దాఖల స్థిరాస్తి జప్తు చేసి దానిని వేలం వేసి తన బాకీ డబ్బులు వసూలుకు పై E.P. దాఖలు చేసియున్నాడు. సదరు ఆస్తిని వేలం వేయుటకు ఎవరికైనా, ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల పైన కనపరచిన కోర్టులో 27–3–2024 తారీఖున ఉదయం 10.30 నిముషములకు మీరు స్వయంగా కానీ, వకీలు ద్వారా కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడును.

SCHEDULE

The Property stands in the name of Kota Sujatha Situated in Kadapa District, Kadapa Sub-Division, Kadapa Municipal Corporation Area Limits, Patha Kadapa Gram Polam in Sarkar Tari D.No.963 in an extent of Ac.1.39 cents or 0.563 Hectors Pura bounded with:
East: Land of Chinnapureddy Palli Siva Reddy, West: Road, North: Land of Indhireddy Madhava reddy, South: Land of Khadar Khan.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
జి.త్రివిక్రమ్‌సింగ్,
అడ్వకేట్,
కడప. సెల్: 9866790979.